తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం

7 ఫిబ్రవరి 2026

Follow :







# బిజెపితోనే ఆమనగల్ ప్రగతి సాధ్యం

## కేంద్ర నిధులతో పట్టణ అభివృద్ధి హామీ

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విరుచుకుపడిన మంత్రి కిషన్‌రెడ్డి
- భారీ ర్యాలీలో బీజేపీ అభ్యర్థులకు మద్దతు
- గ్రామ సమస్యలపై సర్పంచ్ వినతి.. సానుకూల హామీ

**ఆమనగల్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ఉందని, తెలంగాణలో బీజేపీ బలపడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ధీమాగా అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమనగల్ పట్టణంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారితో కలిసి బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ పాలన అంతమైందని, దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పాలన మొదలైందని విమర్శించారు. తెలంగాణ వెనుకబాటుకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయేనని, దేశానికి పట్టిన పీడ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. రాష్ట్రాల అభివృద్ధికి నిధులు కేంద్రం నుంచే వస్తున్నాయని, పేరు పెత్తనం మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ వారిదే అని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికలు కేవలం మున్సిపాలిటీ ఎన్నికలు కాదని, తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించి వివాదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. ఆమనగల్ మున్సిపాలిటీలో 15 బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలకు ఇండ్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి రెండు లక్షల ఇండ్లు కేటాయించారని తల్లోజు ఆచారి చెప్పారు. ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, మిగిలిన సమస్యల పరిష్కారానికి మళ్లీ బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే సుమారు 100 కోట్ల నిధులతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు కండే హరిప్రసాద్, చుక్క అల్లాజి గౌడ్, సునీత, ప్రశాంత్, నిరంజన్, జానయ్య, నరేందర్, నరసింహ, మహేష్, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



ఇక తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఇతర గ్రామాలకు అనుసంధాన రోడ్లు, గ్రంథాలయ నిర్మాణం, పీఎస్సీస్ సెంటర్ ఏర్పాటు, అసంపూర్తి గ్రామ పంచాయతీ భవనానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. చిన్న వయసులోనే మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచిగా బీజేపీ తరపున విజయం సాధించిన చంద్రశేఖర్‌ను కేంద్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సమస్యలను సావధానంగా విని సానుకూలంగా స్పందించి పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లోజు ఆచారి, నాగిళ్ల రమేష్, దేరంగుల నరసింహా, కళ్యాణ్కర్ సాయిరాం, జెట్టి రాజ్ కుమార్, రాగుల నరేష్, దేవేందర్, ఎంగిరాజు, బంగారుగడ్డ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశ అభివృద్ధి



## బీజేపీ కార్పొరేటర్ స్పోక్ పర్సన్ ఆకుల శ్రీవాణి

తాండూరు ఫిబ్రవరి 6(జనంసాక్షి)భారతీయ జనతా పార్టీతోనే దేశ అబివృద్ధి సాధ్యమని బీజేపీ కార్పొరేటర్ స్పోక్ పర్సన్ ఆకుల శ్రీవాణి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి సూచనలతో తాండూరు మున్సిపాలిటీలో ని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు దొంగల పార్టీలుగా తయారయ్యావని ఆరోపణలు చేశారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీతోనే దోస్తీ ఎంఐఎం పార్టీ కే సాధ్యమని విమర్శించారు.కాంగ్రెస్,బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు దేశ అభివృద్ధి కోసం ఆలోచన చేయని పార్టీలన్నారు .రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వత్తస్తు పలుకుతున్నారని మండిపడ్డారు.ఎంఐఎం పార్టీ అని, అలాగే కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలో కూడా దేశం పై ధర్మం పై అపోహలతో కూడుకున్న పార్టీలు అని ఈ పార్టీలను అసలు నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలేశ్వర్ గుప్త ,మనోహర్ రావు ,కృష్ణ ముదిరాజ్, విజయ్ కుమార్ బంటారం బద్రేశ్వర్ ఉన్నారు.

### గ్రామంలో మంచినీటి సమస్య

# తలెత్తకుండా తగు చర్యలు

### మేడిపెల్లి సర్పంచ్ సుగుణ సంపత్



**యాచారం, ఫిబ్రవరి 06 (జనం సాక్షి):** యాచారం మండలం మేడిపల్లినక్కర్తలో శుక్రవారం సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మొదటి గ్రామ సభ నిర్వహించారు. సభలో పాల్గొన్న వారంతా గ్రామానికి సంబంధించిన పలు అంశాలతో కూడిన సమస్యల్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోనున్నట్లు సర్పంచ్ చెప్పారు. ప్రధానంగా గ్రామంలో విద్య వైద్యం గురించి ఇబ్బందులు పడవద్దన్న ఆలోచనతో మెరుగైన విద్య వైద్య సేవల్ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. గ్రంథాలయ భవనము, విద్యార్థులకు హాస్టల్ భవనం నిర్మాణం, పల్లె వెలుగు దవాఖాన ఏర్పాటు చేసేందుకు గ్రామ సభలో తీర్మానించినట్లు చెప్పారు. గ్రామపంచాయతీ ఆదాయ వ్యయాలపై చర్చించారు. గ్రామసభలో ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు పరిగికి సీఎం రాక

- ట్రాఫిక్ ఆంక్షలు.. దారి మళ్లింపు
- భద్రత దృష్ట్యా ప్రజలు సహకరించాలి
- తిమయ పల్లి ఊట్పల్లి రహదారి మూసివేత
- వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ మళ్లీంపు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఒక ప్రకటనలో తెలియ జేశారు. శనివారం, ఫిబ్రవరి 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బహిరంగ సభను పురస్క రించుకొని దోమ మండల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు.సభకు వచ్చే రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు తిమ్మాయపల్లి – ఊట్పల్లి మీదుగా పరిగికి వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేస్తు న్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో దోమ నుండి పరిగి గడిసింగపూర్ వైపు వెళ్లే ప్రయాణికులు బాస్ పల్లి, బొంపల్లి మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు. అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా, భద్రతా కారణాల దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి వాహనదారులు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది. పరిగి నుండి దోమ వెళ్లే వారు కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలని ఎస్పీ కోరడం జరిగింది.

## మార్గానికి లభించిన మోక్షం

వెంకిర్యాల వాగు బ్రిడ్జికి మహర్దశ! • నేడు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • రూ"4.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

# చిరస్మరణీయుడు పటేల్ ప్రవీణ్ కుమార్

**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



**తాండూరు ఫిబ్రవరి 6(జనంసాక్షి):** యువత హృదయాల్లో పటేల్ ప్రవీణ్ చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ యువనాయకుడు, మాజీ ఎంపీటీసీ స్వర్గీయ ప్రవీణ్ పటేల్ దిన కర్మ సందర్భంగా శుక్రవారం తాండూరు పట్టణంలోని భద్రప్ప చౌక్‌లో వీర శైవ యువదళం మరియు ప్రవీణ్ పటేల్ మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అతిథిగా హాజరై, ముందుగా స్వర్గీయ ప్రవీణ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రవీణ్ పటేల్ సేవ కార్యక్రమాలు ఎప్పుడూ ముందుండేవారని, ఆయన మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వీరశైవ యువదళ సభ్యులు, ప్రవీణ్ పటేల్ మిత్రులు, అభిమానులు , పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ రోడ్డు ప్రమాదం యువకుడు మృతి



**ఉప్పల్ ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** ఉప్పల్ బస్టాండ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం విరారెడ్డిపల్లి చెందిన మహేశ్ (20)ను బస్సు ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ప్రమాద సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఉద్యోగం నిమిత్తం ఉప్పల్ ప్రాంతానికి వచ్చి ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించి పరిస్థితిని సర్దుబాటు చేశారు. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# ఆసుపత్రిలో పండ్ల పంపిణి

**పరిగి ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దోమ ప్రభుత్వ ఆసుపత్రిలో పెషేంట్లకు రోగులకు పండ్లు పంపిణి చేసినట్లు దోమ మండల మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు



కె రాజిరెడ్డి తెలిపారు గురువారం పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య మాజీ ఎంపీపీ రాజగోపాల్ చారి పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ కో ఆప్షన్ ఖాజా పాషా పంచాయతీ వార్డ్ సభ్యులు మైను శ్రవణ్ శివ శ్రీనివాస్ రెడ్డి సాయిలు కమర్ పెంటయ్య సోఫియా తదితరుల తో కలిసి పండ్ల పంపిణి అనంతరం పరిగిలో జరిగే మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే కు శాలువా పూల మాలతో సత్కరించి కేక్ తినిపించి దోమ గ్రామ మండలం తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు రాజిరెడ్డి తెలిపారు.

# వామపక్షల మద్దతు కాంగ్రెస్ పార్టీకే :సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**శామీర్ పేట్, జనవరి 6(జనంసాక్షి):** మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడు చింతల చింతల పల్లి లో నేడు సిపిఐ ఆధ్వర్యంలో విలేకరుల సమా వేశాన్ని రాష్ట్ర సమితి సభ్యులు సాయిలు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరై మాట్లాడు తూ.. స్థానిక మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అదే విధంగా అలియాబాద్ 9,18 వార్డులో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కబ్జాలు, అవినీతి,నియంత్రత్వ పోకడలను అవలంభించి గద్దె దిగిందని కేవలం రైతు బందు చూపించి ప్రచారం చేసుకుంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం,నాయకులు ఇక్కడ ప్రజలకు ఉచితాలు వద్దు అంటూ ప్రచారం చేసుకున్నటువంటి బిజెపి నాయకులు బీహాంలో మాత్రం ప్రతి మహిళకు 10000 ఇవ్వడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గతంలో 100శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించేదని నేడు కొత్తగా కొర్రీలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఇవ్వాలని చెప్పడం వెనకాల గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడమేనని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకం, ఉచిత మహిళా బస్సు, గ్యాస్ సిలిండర్ కు 500, బృహతర లాంటి అనేక పథకాలను తీసుకొని వచ్చి ప్రజలకు సహాయం చేస్తుందని, ఒక ఇలాంటి సంక్షేమ పథకాలను రాబోవు రోజుల్లో అమలు చేయాలంటే సిపిఐ బలపరిచినటువంటి కాంగ్రెస్ ,సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహ, కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దర్శన్, మండల కార్యదర్శి రాములు గౌడ్, కేశవరం శాఖ కార్యదర్శి వెంకటేష యాదవ్, మండల సహయ కార్యదర్శి శాఖ కార్యదర్శి సోగడ రమేష్, రైతు సంఘం నాయకులు పెరమండ్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# యాచారం ప్రభుత్వ హాస్పిటల్లో 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలి



**కాళ్ళ జంగయ్య**

**యాచారం, (జనంసాక్షి):** యాచారం ప్రభుత్వ హాస్పిటల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని ఈ రోజు నంది వనపర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపరిండెంట్ నవీన్ కుమార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎంజాల అంజయ్య మాట్లాడుతూ నంది వనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి కవిత రాత్రి 9 గంటలకు పురిటి నొప్పులతో యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. అక్కడ డాక్టర్లు లేరని, అవసరమైన పరికరాలు లేవని సిబ్బంది తెలపగా దిక్కుతోచని స్థితిలో ప్రైవేటు హాస్పిటల్లో చూపించుకునే స్తోమత లేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే కన్నీరే మిగిలిందని బాధపడుతూ 108 అంబులెన్స్ కి ఫోన్ చేయగా అంబులెన్స్ కూడా అందుబాటులో లేక సుమారు 45 నిమిషాలు వేచి చూడాల్సిన పరిస్థితి. 9 తర్వాత కోటి ఆసుపత్రికి తరలించగా కోటి ఆసుపత్రి వెళ్లే వరకు నిండు గర్భవతి క్షేమంగా ఉందని, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో ఒకే అంబులెన్స్ ఉండడం వల్ల ఒకేసారి రెండు ప్రమాదాలు జరిగితే దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుందని మండలానికి అంబులెన్స్ లు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయి వరకు పెంచడం సంతోషకరమైన విషయం, హాస్పిటల్స్ స్థాయి పెంచిన 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండకపోవడం గమనార్హం. కాబట్టి తక్షణమే ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధుల స్పందించి వారం రోజులలోపు డాక్టర్లు ఉండేటట్లు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇట్టి సమస్యను వారంలోపు తీర్చకపోతే యాచారం ప్రభుత్వ హాస్పిటల్ ముందు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కొంగరి యాదయ్య, ఉపాధ్యక్షులు కొంగరి శివ,ప్రచార కార్యదర్శి పంది వంశీ, ఆటల కార్యదర్శి ఎంజాల అరుణ్, కార్యవర్గ సభ్యులు మూలి శివ, పంది అంజన్ తదితరులు పాల్గొన్నారు.

# వనంపల్లిలో వైభవంగా శివపూజలు

## ద్వాదశ జ్యోతిర్లింగ పడిపూజ నిర్వహించిన గురుస్వామి కమ్మరిభూపాలాచారి



**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** ఈరోజు వనంపల్లిలో అంగరంగ వైభవంగా శివమహా పడిపూజ గురుస్వామి కమ్మరిభూపాలాచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం స్వాములకు జ్యోతిరిముడి కార్యక్రమం జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు గురుస్వాములు, శివస్వాములు పాల్గొన్నారు.

# అపోలో ఆసుపత్రి డాక్టర్ విజయానంద రెడ్డికి పద్మశ్రీ

## పద్మశ్రీ రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న సొంత గ్రామ ప్రజలు ఆయనను అభినందించిన గోపాల్ రెడ్డి అర్చన దంపతులు

**నందిగామ ఫిబ్రవరి 6(జనంసాక్షి)** :హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో రేడియేషన్ ఆంకాలజిస్ట్ గా పని చేస్తున్న అంకాలజిస్ట్ పనిచేస్తున్న డాక్టర్ విజయ ఆనంద రెడ్డికి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సామాజికవేత్త నందిగామ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులైన తాండ్ర అర్చన గోపాల్ రెడ్డి దంపతులు అన్నారు. గురువారం ఆయనను కలిసి శాలువాతో సన్మానించినట్లు వారి పేర్కొన్నారు. వైద్యరంగంలో



ఎన్నో విజయాలను చూసిన విజయానంద రెడ్డి సేవలు అమోఘమని ఆయన ఎంతోమంది నిరుపేద ప్రజలకు ఆయన సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయనతోపాటు గ్రామానికి చెందిన ఎంతో మంది యువతీ యువకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామస్తునికి పద్మశ్రీ దక్కడం మాకు ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు.

# కాంగ్రెస్ గారడి మాటలు నమ్మి మళ్ళీ మోసపోకండి

- ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 6(జనంసాక్షి):** కాంగ్రెస్ గారడి మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాత తాండూరులో (13,14,15 వార్డుల) స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పైలెట్ రోహిత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గారడి మాటలు విని మళ్ళీ మోసపోకండని సూచించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు.ఆసరా పించన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచారా. మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామన్నారు.. ఇచ్చారా.కల్యాణలక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామ న్నారు..ఇచ్చారా అంటూ పేర్కొన్నారు. .ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా అని ప్రజలు చెప్పా లన్నారు.గతంలో పెళ్లి జరిగిన నెల రోజుల లో కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశా మన్నారు. ఇప్పుడు పెళ్లి జరిగి పిల్లలు పుట్టిన తరువాత కూడా చెక్కులు రావడం లేదన్నారు.రైల్వే బ్రిడ్జికి నేను రూ.74 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించాను.నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయకుండా ప్రజలతో ఆడుకుంటోందన్నారు.పాత తాండూరు ప్రజల కోసం బస్తీదవాఖానా కట్టించాను.ఇప్పుడు అక్కడ వైద్యులు ఉంటున్నారా. .మందులు దొరుకుతున్నాయా అని ప్రశ్నించారు. రెండేళ్లుగా పాతతాండూరు అభివృద్ధిని కాంగ్రెస్ ఎమ్మెల్యే పట్టించుకోలేదు.ఇప్పుడు మునిసిపల్ ఎన్నికల కొరకు పచ్చి అబద్దాలు ఆడుతున్నాడు .కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని శోభారాణి అక్క, యువ నాయకుడు సురేష్, అబ్రార్‌లాలా సతీమణి నజియా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి



**ఉప్పల్ ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** మాజీ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, న్యాయవాది, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి, కమ్యూ నిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ప్రజా రవాణా వినియోగంపై తన అనుభవాన్ని ఆయన పంచుకున్నారు. సామాన్య ప్రజల జీవనాడిగా ఆర్టీసీ వ్యవస్థ ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలను అనుసంధానిస్తూ కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులకు ఆర్టీసీ కీలక సేవలం దిస్తోందని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ సామాజిక బాధ్యతను సమర్థవంతం గా నిర్వర్తిస్తోందని తెలిపారు.ఆర్టీసీ బలోపేతం కావడం వల్ల అందరికీ చౌకైన ప్రయాణ సౌకర్యం లభించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడు తుందని, ట్రాఫిక్ సమస్యలు కూడా తగ్గుతాయని వివరించారు. ప్రజా ప్రతిని ధులు, నాయకులు కూడా ప్రజా రవాణాను వినియోగిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఆర్టీసీని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచి, సేవలను విస్తరించి, కార్మికుల హక్కులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు కూడా ఎక్కువగా ప్రజా రవా ణాను ఉపయోగించి ఆర్టీసీ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు .ప్రజా రవాణాను కాపాడటం అంటే ప్రజా సంక్షేమాన్ని కాపాడటమే అని డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి స్పష్టం చేశారు.

## రూ.20 కోట్లతో ఉప్పల్ నల్ల చెరువు అభివృద్ధి

### కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డితో కలిసి చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్



**ఉప్పల్ ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** ఉప్పల్ నల్ల చెరువును రూ.20 కోట్ల వ్యయంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి సుందరీకరణ చేపడుతున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఆయన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్ల చెరువును సందర్శించారు.ఈ సందర్భంగా చెరువులో చేపడుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ రంగనాథ్ సూచించారు. నల్ల చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న కబ్జాలను త్వరలోనే తొలగించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలకు ఉపయుక్తంగా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చెరువు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి అనంతరం నల్ల చెరువు ప్రాంతం మరింత ఆకర్షణీయంగా మారుతుందని పేర్కొన్నారు.

## హబ్సిగూడ: కరెంటు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**ఉప్పల్ (జనంసాక్షి):** హబ్సిగూడ సర్కిల్ పరిధి లోని వివిధ ప్రాం తాలలో కరెంటు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు అప్రమత్తంగా పనిచేస్తున్నట్లు పేర్కొ న్నారు. తమ ప్రాంతాలలో కరెంటు సమస్యలు ఏర్పడితే నేరుగా ఉప్పల్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న విద్యుత్ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అదేవిధంగా, కరెంటు సంబంధిత ఫిర్యాదుల కోసం పందొమ్మిది పన్నెండు నంబరు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటు ఓందని వెల్లడిం చారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

## మణికొండ కాలనీ సమస్యలపై విస్తృత పర్యటన



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):** మణికొండ కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి స్థానిక కాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన నేరుగా తెలుసుకున్నారు. ముఖ్యంగా మౌలిక వసతుల సమస్యలపైకాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కాలనీలోని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు ఆర్.శ్రవణ్, గంగాధర్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**మర్పల్లి ఫిబ్రవరి 6 (జనంసాక్షి):** ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన సంఘటన మర్పల్లి మండల పరిధి లోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మర్పల్లి ఎస్సై రావూఫ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన హరిజన్ నర్సింలు (48) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కూతుర్ల పెళ్లిళ్లు చేశాడు. కుమారుడు చదువు రీత్యా హైదరాబాద్లో ఉంటూ చదువుకుంటున్నాడు. కూతుళ్ళ పెళ్లిళ్లు చేయడం తో కొద్దిగా ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. కుటుంబ పోషణ భారంగా మారడంతో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు వారి పొలాలకు వెళ్లే దారిలో పురుగుల మందు తాగాడు. అటుగా వెళ్లే వారు చూసి మృతుని భార్యకు తెలుపగా వెంటనే చికిత్స నిమిత్తం వికారాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మహిళా సంక్షేమానికి పెద్దపీట

### సర్పంచ్ చప్లి భాస్కర్ నాయక్



**కేశంపేట, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని సర్పంచ్ కాట్రావత్ చప్లి భాస్కర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పుట్టోని గుడా గ్రామపంచాయతీలో ఈజీఎస్ నిధులు పది లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు ఆర్థికంగా రాణించాలనే ఉద్దేశంతో అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల రాజు, పంచాయితీ కార్యదర్శి అలివేల, వార్డు సభ్యులు పట్నం కుమార్, కేశంపేట నరసింహ, వి. రాములు, అంజమ్మ బాల్య, నాయకులు ప్రవీణ్ యాదవ్, పెద్దిని రాజు యాదవ్, లింగం యాదవ్, రాజు యాదవ్, పట్నం రాజు యాదవ్, శ్రీను యాదవ్, పెద్దిని యాదయ్య, తోకల మల్లయ్య , పెద్దిని మల్లయ్య , పెద్దిని లింగం, మహిళా సంఘం అధ్యక్షురాలు పోతర్ల గీత, పెద్దిని పద్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నూతన బోరు మోటారు ప్రారంభం

**కేశంపేట, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ 4 వ వార్డ్‌లో నూతన బోరు మోటారును గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్ ప్రారంభించారు. నాలుగో వార్డులో నీటి సమస్యను తీర్చాలని కాలనీ వాసులు కోరడంతో సింగిల్ ఫేజ్ బోరును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.వచ్చే వేసవికాలంలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పసుల నరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టెల అంజయ్య యాదవ్, నాయకులు నిర్ధవెల్లి జంగయ్య, నక్క మల్లేష్ పాల్గొన్నారు.



## క్యాట్ ఫలితాలలో శ్రీచైతన్య ప్రభంజనం




**సికింద్రాబాద్, (జనంసాక్షి) :** శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్ విద్యార్థులు క్యాట్ ఫలితాలలో అద్భుతమైన ఫలితాలు సాధించారని మెహిదీపట్నం శ్రీచైతన్య విద్య సంస్థల ఏజీఎంబి. కృష్ణ తెలియజేశారు. గత సంవత్సరం 2025 డిసెంబర్ నెలలో దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పరీక్షలో 41 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి నగదు బహుమతిని సాధిం చారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభతో విద్యార్థులకు నగదు బహుమతితోపాటు బంగారు పతాకాలు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రమ్య మాట్లాడుతూ ఎలాంటి పోటీ పరీక్షలు అయినా శ్రీచైతన్య విద్యార్థులు ముందుంటారని తెలియ చేయడానికి ఈ ఫలితాలే మా నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంబి కృష్ణ, ఆర్. ఐ చక్రి, అకాడమిక్ కోఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రమ్య, డీన్ భిక్షపతి, సి అండ్ ఐకాన్ ఇన్‌ఛార్జీలు స్వప్న, అనిల్, ఒలంపియాడ్ ఇంచార్జీ హారతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## జ్ఞాన సామర్థ్య పరీక్షల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):** విద్యార్థుల్లో దాగి ఉన్న జ్ఞాన సామర్థ్యాన్ని వెలికితీసి భావి భారత శాస్త్రవేత్తలను తయారు చేయడమే తమ లక్ష్యమని కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సంకూరి జయ ప్రకాష్ అన్నారు. ఇటీవల కాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞాన సామర్థ్య పరీక్ష ఫలితాలు తమ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కాట్ పరీక్షల్లో ఆదిత్య టాలెంట్ హైస్కూల్‌కు చెందిన పి. వికాస్ రెడ్డి 7వ ర్యాంక్ సాధించి హాంకాంగ్ స్పేస్ మ్యూజియం ట్రిప్కు ఎంపికయ్యారు. అలాగే ఇ. మనోజ్ కుమార్, ఎం.పుష్ప, ఎస్.లస్యా జాతీయ స్థాయిలో 98వ ర్యాంక్ సాధించగా, ప్రవీణ్ కుమార్ బాలరామ్ 130వ ర్యాంక్ సాధించి కాట్ అకాడమీ, బెంగళూ రులోని ఇస్రో సెంటర్ సందర్శన ట్రిప్కు ఎంపికయ్యారు. ఇక వి. ప్రవీణ్ 17వ ర్యాంక్, కె. శ్రీకాంత్ రెడ్డి 22వ ర్యాంక్ (కొలకత్తా), కే. ఐశ్వర్య 211వ ర్యాంక్, రాజీవ్ యాదవ్ 235వ ర్యాంక్ సాధించి హైదరాబాద్ ట్రిప్కు ఎంపిక య్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనితా రామకృష్ణ, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## టీ కొట్టులో గంజాయి విక్రయం 730 గ్రాములు స్వాధీనం



**ఉప్పల్ ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** ఉప్పల్‌లో గంజాయి అక్రమ విక్రయం వెలుగులోకి వచ్చింది. శుక్రవారం ఉప్పల్ హెడ్ పోస్టాఫీస్ ఎదుట ఉన్న ఓ టీ కొట్టులో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఎన్ఫోర్స్‌మెంట్ బీ టీమ్ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో టీ కొట్టు యజమాని వద్ద పనిచేస్తున్న ఉద్యానాథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. టీతో పాటు గంజాయి ప్యాకెట్లను ఒక్కోటి రూ.500కు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడు బీదర్ నుంచి గంజాయిని తెప్పించి, స్కూటీలో దాచినట్లు పోలీసులు గుర్తించారు. సీఐ సుభాష్ చందర్, ఎస్సై అఖిల్ నేతృత్వంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి మొత్తం 730 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భారతి నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా:అరికెపూడి



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి భారతి నగర్ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు భారతీ నగర్ డివిజన్ పరిధి ఎంఐజి కాలనీలో 41.40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన పూకరుపేట డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి అరికెపూడి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతి నగర్ డివిజన్ పరిధిలో భూగర్భ ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఇందులో భాగంగానే ఆయా కాలనీల ప్రతినిధుల అభ్యర్థన మేరకు పలు అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఎంఐజి కాలనీలో 41. 40 లక్షల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి పనులకు శంకుస్థాపన చేసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వంనుండి ప్రత్యేక నిధులు వెచ్చింప జేయడంద్వారా అన్ని రంగాలలో తీర్చిదిద్ది విశ్వనగరం పరిధిలో ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అరికెపూడి గాంధీ ధీమాను వ్యక్తంచేశారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కోట్ల రూపాయల నిధులు వెచ్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంసంసిద్ధంగా ఉందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమ న్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ప్రతి బస్తీ, కాలనీలో సమగ్రమైన మౌలిక సదుపాయాల కల్పననే తన ధ్యేయంగా పనిచేస్తున్నానని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1650 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని, ఇందులో భాగంగానే ప్రాధాన్యత క్రమంలో అంచలంచెలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రతి డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. సంక్షేమం , అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గంగా నిలబెట్టాలన్నదే తన ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి విభాగం డిజిఎం శ్రీమన్నారాయణ, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, నాయకులు కాలనీవాసులు, కాలనీలఅసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలపై గులాబీ జెండా పక్కా ఎగురవేస్తాం

- మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి
- మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సబిత ఇంద్రారెడ్డి



**మొయినాబాద్, ఫిబ్రవరి 06, (జనంసాక్షి):** మున్సిపాలిటీలపై గులాబీ జెండా పక్కా ఎగరవేస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీపై పక్కగా బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్ని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఎ ఒక హామీ అమలుచేయలేదన్నారు. జరగనున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా బుద్ధి చెప్తారని,అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంత కలిసికట్టుగా సమన్వయంతో కష్టపడితే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని సబిత ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలపై తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేస్తామన్ని సబిత ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, నరోత్తంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, సీనియర్ నాయకులు అల్లం శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ రెడ్డి, రాఘవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండె చప్పుడే జనంసాక్షి

**నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కళ్లెం నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** జనంసాక్షి దిన పత్రిక 2026 వ సంవత్సరపు నూతన క్యాలెండర్‌ను హయత్ నగర్ రిపోర్టర్ గడ్డం సత్య నారాయణ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భం గా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల గుండె చప్పుడే జనం సాక్షి దినపత్రిక" అని అన్నారు. నిర్భయంగా, నిష్పక్షపాతంగా, ప్రజల యొక్క సమస్యలను వెలికి తీయ్యాలని, అప్పుడే పత్రికలకు మంచి గుర్తింపు, గౌరవం వస్తుందని వారు అన్నారు. విభిన్న కథనాలతో ప్రజల మనసులను చూరగొంటు జనం సాక్షి దిన పత్రిక ముందుకు పోవాలని ఆశిస్తున్నాను. సమాజ శ్రేయస్సు కోసం పాటు పడుతున్న ఈ పత్రికకు రానున్న రోజు లలో మంచి గుర్తింపు పొంది, ప్రజాదరణను చూరగొనాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, సత్తయ్య, గఫూర్, పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుతో శీనన్న భేటీ

**ఘనంగా సన్మానించి స్వాగతం**



**తాండూరు ఫిబ్రవరి 6 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నివాసాన్ని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈవో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు మంత్రి శ్రీధర్ బాబుని తన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అల్పాహారం అనంతరం మున్సిపల్ ఎన్నికల ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు.

# మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతల గుండాలపై చర్యలు తీసుకోవాలి

**డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



**శామీర్ పేట్, జనవరి 6(జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ నేతలను వేట కొడవళ్లు, గొడ్డళ్లతో బెదిరిస్తున్నారని కాంగ్రెస్ మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ఆరో పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డికి సంబంధించిన గుండా లు, రౌడీ షీటర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడు తున్నారని ఆరోపించారు. నాలుగు రోజులుగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేయకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు.అంతేకాకుండా ఎస్సీ జిల్లా కన్వీనర్ సునీత పై దాడి చేశారని ఆరోపించారు.బీఆర్ఎస్ నేతలు దౌర్జన్యాల కు పాల్పడి, తిరిగి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి బట్టబాజీ మాటలు మానుకోవాలని, గత పదేళ్లలో ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు.రౌడీలను వెంట పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, డబ్బుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు వివాదాలు సృష్టిస్తున్నారని, ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్తూ ప్రచారం కొన సాగిస్తున్నామని వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు రమేష్,అంజి రెడ్డి, మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భుజస్కందాలపై....కౌన్సిలర్ల పూర్తి బాధ్యత

- మున్సిపల్ ఎన్నికల్లో.....36వార్డులలో కాంగ్రెస్
- విజయకేతనం... పక్కా
- మున్సిపల్ పిఠం కాంగ్రెస్ కైవసం ఖాయం
- ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 6(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో తాండూరు పట్టణంలో ని 36వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులు విజయకేతనం ఎగ రండం ఖాయమని ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలనేపథ్యంలో 36 వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ బలపరచిన కౌన్సిలర్ వ్యక్తులను తన భుజస్కం దాలపై మో స్తూ విజయ తీరాలవైపు నడిపిస్తూన్నారు.ఈ సందర్భంగా ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నే అనేక విదాలుగా అబివృద్ధి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అండదం డలతో అబివృద్ధి పరుగులు పెట్టి స్తున్నా మన్నారు. మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంటే అభివృద్ధిని మరింత మెరుగు పరుస్తామన్నారు. 36 వార్డులలో కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటే మున్సిపల్ 75 వసంతాలు చేసుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

# ఢిల్లీ బయలుదేరిన వెళ్లిన వికారాబాద్ జిల్లా బాల ఒగ్గు కళాకారులు

**ఈనెల 10 నుండి 14 వరకు బాల సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన**



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):** ఢిల్లీలోని జాతీ య నాటక విద్యాల యంలో ఒగ్గుడోలు ప్రదర్శన నిర్వ హించేందుకు వికారాబాద్ జిల్లా నుండి 9 మంది బాల ఒగ్గు కళాకారులకు అరుదైన గౌరవం లభించింది.దీంతో శుక్రవారం వారు ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలం నాందార్ పూర్ గ్రామానికి చెందిన మల్లికార్జున ఒగ్గుడోలు సేవా సమితి ప్రధాన కార్యదర్శి,టీం లీడర్ సంధం శివకుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాల ఒగ్గు కళా కారులకు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 20 మందికి అవకాశం రావడం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట,కొడంగల్, దౌల్తాబాద్,ధరూరు, యాలాల ,తాండూ రు మండలాలకు చెందిన నవీన్,అరవింద్, భాను, నరేందర్ ,ప్రశాంత్, భార్గవ్, నరేష్, సుశాంత్ ఉన్నారని వీరు ఈనెల 8వ నుండి రిహార్సల్స్ లో పాల్గొని, 10 నుండి 14 వరకు టీంలీడర్ కుంట సదయ్య ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆరోగ్యమే అసలైన సిరి సంపదలు

**ప్రజల సేవకే ఆధునిక వైద్యం**
**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



**హయత్ నగర్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో వెల్నాక్స్ మెడికల్ రెహబిలిటేషన్ సెంటర్‌ను భారత మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలు రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా మారాలని, పేదలకూ ధనికులకూ తేడా లేకుండా ఉచితంగా అందుబాటులో ఉండాలని వారు అన్నారు. ఆరోగ్యమే అసలైన సిరి సంపదలని వారు గుర్తు చేశారు. యువత కాలానికి తగ్గట్టు కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభ్యసించి, సమాజంలో నాయకత్వ పాత్ర పోషించే స్థాయికి ఎదగాలని వారు పిలుపునిచ్చారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, నాణ్యమైన పునరావాస వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వెల్నాక్స్ మెడికల్ రెహబిలిటేషన్ సెంటర్ యజమాన్యం డాక్టర్ స్వాతి ప్రత్తిపాటి, డాక్టర్ సిద్ధార్థ్ సాయి లను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజారోగ్యానికి ఇది కీలక మైలురాయిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. వీరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి మేలు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కామినేని ఎండి శశిధర్, ఆర్ఎస్ఎస్ ఏపీ ప్రాంత సంఘూచాలక్ సుందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోతాయిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పునరుద్ధరణ పనులకు భూమి పూజ

**శామీర్ పేట్, జనవరి 2(జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోతాయిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పూర్తి స్థాయి పునరుద్ధరణ పనుల కోసం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు.ఈ పాఠశాల అభివృద్ధికి కావలసిన నిధులను సి ఎస్సార్ కార్యక్రమంలో భాగంగా ఎన్ సి ఆర్, ఎన్ఐ ఓఎక్స్ సంస్థ, హైదరాబాద్ మరియు హావిన్ హోల్ సంస్థ, బెంగుళూరు సంయుక్తంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా హావిన్ హోల్ సంస్థ ప్రతినిధి శ్రీ నంది మాట్లాడుతూ.. పాఠ శాలలో వాటర్ ఫిల్టర్, కంప్యూటర్,ప్రింటర్, మైక్ సెట్,ఫర్నిచర్,తరగతి గదుల పూర్తి పునరుద్ధరణ, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, కాంపౌండ్ వాల్ నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వివరించారు.ఎన్సిఆర్, ఎన్ ఐఓఎక్స్ సంస్థ ప్రతి నిధి శ్రీ మాట్లాడుతూ.. ఈ పనులకు అవసరమైన మొత్తం నిధులను తమ సంస్థ ద్వారా అందిస్తా మని, విద్యార్థులకు మెరుగైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.పాఠశాల అభి వృద్ధికి ముందుకు వచ్చిన ఎన్సిఆర్, ఎన్ఐఓఎక్స్, హావిన్ హోల్ సంస్థలకు మండల విద్యాధికారి కమలాకర్,జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మరియు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.కమలాకర్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గూడూరు మోహన్ రెడ్డి,తిగుళ్ల దర్శన్ గౌడ్,చింతల నర్సింహారెడ్డి, చింతల బల్వంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ తిగుళ్ల హరిబాబు,స్థానికులు తిగుళ్ల ప్రవీణ్ గౌడ్, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# రీజెన్సీలో 'బోర్డియక్స్ కుకరీ మాస్టర్ క్లాస్'



**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):** భాగ్యనగరం అరుదైన ఘట్టానికి వేదికైంది. అంతర్జాతీయ పాకశాస్త్ర ప్రాభవం ఉట్టిపడింది. దక్షిణాదిలో ప్రసిద్ధ హాస్పిటాలిటీ విద్యా సంస్థ రీజెన్సీ కాలేజ్ ఆఫ్ క్యూలినరీ ఆర్ట్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఖైరతాబాద్; వేదికగా 'బోర్డియక్స్ కుకరీ మాస్టర్ క్లాస్', ఇంటర్నేషనల్ ఫ్రెంచ్ క్యూలినరీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్' నిర్వహించారు. ఫ్రాన్స్, భారత్ మధ్య సాంస్కృతిక, విద్యా సంబంధాలను ఇది పటిష్టం చేసింది. ఫ్రెంచ్ మాస్టర్ షెఫ్‌లు రీజెన్సీ విద్యార్థులకు అంతర్జాతీయ వంట పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. అదే సమయంలో తెలంగాణ ప్రామాణిక రుచులు, సంప్రదాయాల ను ఫ్రెంచ్ ప్రతినిధులకు పరిచయం చేశారు. తెలంగాణ ప్రభుత్వం, ఫ్రాన్స్‌కు చెందిన 'లైసీ డి గాస్కోన్' ఆధ్వర్యంలో రీజెన్సీ కాలేజీ సహకారంతో మూడు ప్రత్యేక మాస్టర్ క్లాస్‌లు జరిగాయి. అందులో ఫ్రెంచ్ కుకరీ (వంటకాలు), ఫ్రెంచ్ క్లాసికల్ పానీయాలు, ఫ్రెంచ్ ఆర్ట్ ఆఫ్ డైనింగ్ (భోజన మర్యాదలు) ఉన్నాయి. రీజెన్సీ కాలేజీ విద్యార్థులకు ఫ్రెంచ్ మాస్టర్ షెఫ్‌ల నుంచి మెళకు వలు నేర్చుకునే అరుదైన అవకాశం లభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి సాంస్కృతిక మార్పిడి ఒప్పందంపై సంతకం చేశారు.

# భారతీయ జనతా పార్టీతోనే పట్టణ అభివృద్ధి సాధ్యం

**కార్పొరేటర్ స్పోక్ పర్సన్ ఆకుల శ్రీవాణి**



**తాండూరు ఫిబ్రవరి 6(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమని కార్పొరేటర్ స్పోక్ పర్సన్ ఆకుల శ్రీవాణి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం తాండూర్ పర్యటనకు విచ్చేసిన ఆమె 24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి సాహు శ్రీలతకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 24 వార్డు ప్రజలతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్పోక్ పర్సన్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన సాహూ శ్రీలతను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. 24వ వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వార్డు లో నెలకొన్న సమస్యలను అక్కడి ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఆశీర్వ దించి ఆశీర్వదిస్తే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తామన్నారు.

# హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని కమలానగర్ లో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నవజీ వన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో సంవత్సరాలుగా ఉన్న రోడ్ల సమస్యల కు శాశ్వత పరిష్కారం కల్పించడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని వారు ఆదేశించారు. కాలనీవాసులు తమ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగిస్తూ హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు టీవీ రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా.. అరికెపూడి



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మౌలిక వసతులతో పాటు సమగ్రాభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు 1.81 కోట్ల 45 వేల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న భూగర్భడ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. చందానగర్ డివిజన్ పరిధి తారా నగర్ శివాజీ నగర్ హుడా కాలనీ పేస్టు చందానగర్ గౌతమి నగర్ వేముకుంట మేకర్ సెక్షన్ ఫ్రెండ్స్ కాలనీ భవానిపురం వీకర్ సెక్షన్ కాలనీలో కోటి 81 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి, జలమండలి అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం సంతోషించదగ్గ విషయమని, ప్రధానంగా భూగర్భ డ్రనేది వ్యవస్థను బలోపేతం చేసుకోవడం డివిజన్ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. దీనికితోడు ప్రతి కాలనీలో స్వచ్ఛమైన రక్షిత మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలన్న లక్ష్యానికి చేరువవుతామన్నారు. యుజిడి పైప్ లైన్ నిర్మాణపు పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని భరోసాను వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరిసర ప్రాంతాల కాలనీ వాసులకు, ప్రజలకు సాంత్వన చేకూరేలా పనులు చేపడుతా మని, ఎన్నో ఏండ్ల మురుగునీటి సమస్యకు త్వరలోనే ముగిసిపోనుందన్నారు. ప్రజావసరాల దృష్ట్యా చందానగర్ డివిజన్ పరిధిలో యుజిడి పనులు చేపట్టడం ల కల్పనకు పెద్దపీట వేస్తామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పననే తమ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ క్రమంలో తారా నగర్ లో 13.85 లక్షల రూపాయల అంచనా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు, శివాజీ నగర్ కాలనీలో 7.7 లక్షల రూపాయలతో చేపట్టనున్న యుజిడి పనుల కు, హుడా కాలనీ ఫేస్ 2 లో 23.40 లక్షల రూ పాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు, చందానగర్‌లో 15.30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పను లకు, గౌతమీ నగర్ కాలనీలో 53.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యు జిడి పనులకు, వేముకుంట వీకర్ సెక్షన్ కాలనీలో 11.20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు, ఫ్రెండ్స్ కాలనీలో 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు, భవానిపురం వీకర్ సెక్షన్ కాలనీలో 18.50 లక్షల రూపాయల అంచ నా వ్యయంతో చేపట్టనున్న పనులకు డివిజన్ కార్పొరేటర్‌తో కలిసి అరికపూడి ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలమండలి విభాగం డిజిఎమ్ శ్రీమన్నారాయణ, నాయకులు, కాలనీల అసోసి యేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

## ఐటీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నేత సుదర్శన్ గౌడ్

### కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 6(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీకి చెందిన సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం తాండూరు పర్యటనకు వచ్చిన ఐటీ శాఖ మంత్రి శ్రీదర్ బాబు సమక్షం లో సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సుదర్శన్ గౌడ్‌ను స్వాగతించి మంత్రి సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యె మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి తాండూరు మున్సిపల్ 10వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఎండీ శికంధర్ మరియు పాపెజ్, ఆఫ్రోజ్ ఖాన్, అక్రమ్‌తో పాటు 17వ వార్డు నుండి ఖలీద్, మెరాజ్, సమీర్, ముజాహిద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొంలు రామ్మోహన్, డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురలీగౌడ్, బంటు మల్లప్ప, జుబేర్ లాల, మసూదన్, విజయ భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో అర్ధరాత్రి వ్యాన్ చోరీ

**- ఆందోళనలో గ్రామస్థులు**
**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీస్ లులి**



**కొందురు (జనంసాక్ష):** కొందుర్గు (రామచంద్రపురం) మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ అనే వ్యక్తికి చెందిన ఓమ్ని వ్యాన్ (నెంబర్:TS07 JM5454)ను దొంగలు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. రమేష్ గౌడ్ ప్రతిరోజూ లాగే తన వ్యాన్‌ను ఇంటి ఆవరణలో నిలిపి ఉంచారు. అయితే, అర్ధరాత్రి సమయంలో అదును చూసిన దుండగులు వ్యాన్‌ను దొంగిలించి పరారయ్యారు. ఉదయం నిద్రలేచి చూసేసరికి వాహనం కనిపించకపోవడంతో బాధితుడు కంగుతి న్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. గ్రామ నడిబొడ్డున, జనసంచారం ఉండే ప్రాంతంలోనే ఈ చోరీ జరగడం స్థానికులను తీవ్ర ఆశ్చర్యా నికి, ఆందోళనకు గురిచేసింది. రక్షణ ఉండాల్సిన ఊరి మధ్యలోనే దొంగతనం జరగడంతో ప్రజలు భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుడు రమేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల ను పట్టుకునేందుకు గ్రామంలోని సీసీ కెమెరాల ఫుటేజ్ లను పరిశీలి స్తున్నట్లు ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు.

### బిజెపికి పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ రాజీనామా

## పార్టీలో ఆదరణ లభించడం లేదనే నిర్ణయం

## టికెట్టు ఆశించిన వ్యక్తులకు ఆశాభంగం



**తాండూరు ఫిబ్రవరి 6(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీకి తాండూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ రాజీనామా చేశారు. శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో తనకు ఆదరణ లభించడం లేదని రాజీనామా ప్రకటించినట్లు మిట్టి శ్రీనివాస్ వెల్లడించారు. భారతీయ జనతా పార్టీ తాండూరు పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి అనేక సేవలందించానని తెలిపారు. తాండూరు. భారతీయ జనతా పార్టీలో వర్గ పోరు నెలకొందని వెల్లడించారు. కౌన్సిలర్ టికెట్ ఆశించినందుకు ఆశాభంగం ఎదురయిందని విమర్శించారు. పట్టణంలోని వార్డులలో అవగాహన లేని వ్యక్తులకు భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల టికెట్లు కేటాయించడంపై పెదవి విరిచారు. త్వరలోనే ఏ పార్టీలోకి చేరాలనేది వెల్లడిస్తానని తెలిపారు.

## ప్రజల్ని భయబ్రాంతులకు గురి చేస్తున్న అధికార, ప్రతి పార్టీలు



**శామీర్ పేట్, (జనంసాక్షి):** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రాధాంతాల వల్ల గ్రామాల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని బిజెపి సీనియర్ నాయకులు మామిండ్ల అశోక్ అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల ఘర్షణ పై బిజెపి నాయకులు లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో పలువురు బిజెపి నాయకులు ప్రశాంతంగా ఉన్న గ్రామాలను కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పోకడలకు పోయి భయాం దోళనలకు గురయ్యేలా చేస్తున్నారని వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్ని కల సందర్భంగా ప్రశాంతంగా జరుపుకునే ఎన్నికలను దాడులకు పోయి గ్రామ ప్రజలు బిక్కు బిక్కు మంటూ బతికేలా చేస్తున్నారన్నారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్‌లో అన్ని వార్డులు బిజెపి గెలుచుకుంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్నలను రాజకీయాల లబ్ధి కోసం పాడు చెయ్యొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మమిండ్ల శ్రీనివాస్, కైరా యాదగిరి పాల్గొన్నారు.

## ఓటర్లకు స్థానిక సెలవు ప్రకటన

### మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి 11న వేతనంతో సెలవు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026 నేపథ్యంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహించనున్నందున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, దుకాణాలు, కర్మాగారాల్లో పనిచేసే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. తెలంగాణ దుకాణాలు మరియు వాణిజ్య సంస్థల చట్టం-1988, ఫ్యాక్టరీలు, సంస్థల చట్టం-1974 ప్రకారం ఫిబ్రవరి 11న వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమా న్యాలను కలెక్టర్ కోరారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులు సూచించారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి ప్రతిపాదిత భూమి పరిశీలన

### నాగారం గ్రామంలో సర్వే నం. 574 స్థలాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని నాగారం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం నాగారం గ్రామంలోని సర్వే నంబర్ 574లో ఉన్న సుమారు 2000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలాన్ని కీసర తహసీల్దారు యాదగిరి రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ ప్రత్య క్షంగా తనిఖీ చేశారు. సంఘ భవన నిర్మాణానికి అవసరమైన భూమి కేటా యింపు ప్రక్రియలో భాగంగా ఈ పరిశీలన నిర్వహించినట్లు అధికారులు తెలి పారు. ఈ పర్యటనలో సర్వేయర్ వినయ్‌కుమార్, ఆర్ఐ విశ్వనాథ్ పాల్గొన్నారు.

## తిరుమల హిల్స్‌లో 6,054 చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో పార్క్ అభివృద్ధికి చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామి




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి6(జనంసాక్షి):** మణికొండలోని తిరుమల హిల్స్ కాలనీలోని 6,054 చదరపు గజాల ప్రభుత్వ భూమి అభివృద్ధి అంశంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్డబ్ల్యూఏ మణికొండ అధ్యక్షుడు ఆర్వపల్లి వంశీ నేతృత్వంలో ప్రతినిధులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిశారు. ఈ స్థలంలో పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు, మిగిలిన ప్రభుత్వ భూమిని ఫెన్సింగ్ ద్వారా రక్షించేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన సమన్వయం అనుసరణ చర్యలు చేపట్టాలని సీనియర్ అధికారి రాజశేఖర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తిరుమల హిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.పి.అవినాష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస రావు, కాలనీ వాసులు రంగాచారి సుభాష్ పాల్గొన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూముల పరిరక్షణ, అభివృద్ధి విషయంలో అధికారులతో కలిసి నిరంతరం పని చేస్తామని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్డబ్ల్యూఏ స్పష్టం చేసింది.